# దానియేలు 9వ అధ్యాయము

మాదీయుడగు అహష్వేరోషు యొక్క కుమారుడైన దర్యావేషు కల్దీయులపైన రాజాయెను. 2 అతని ఏలుబడిలో
మొదటి సంవత్సరమందు దానియేలను నేను యెహోవా తన ప్రవక్తయగు యిర్మీయాకు సెలవిచ్చి తెలియజేసినట్టు,
యెరూషలేము పాడుగా ఉండవలసిన డెబ్బది సంవత్సరములు సంపూర్తియౌచున్నవని గ్రంథముల వలన
గ్రహించితిని. 3 అంతట నేను గోనెపట్ట కట్టుకొని, ధూళి తలపైన వేసికొని ఉపవాసముండి, ప్రార్థన విజ్ఞాపనలు
చేయుటకై ప్రభువగు దేవుని యెదుట నా మనస్సును నిబ్బరము చేసికొంటిని. 4 నేను నా దేవుడైన యెహోవా
యెదుట ప్రార్థన చేసి యొప్పుకొన్న దేమనగా– ప్రభువా, మాహాత్మ్యము గలిగిన భీకరుడవగు దేవా, నీ ఆజ్ఞలను
అనుసరించి నడుచువారియెడల నీ నిబంధనను నీ కృపను జ్ఞాపకము చేయువాడా,5 మేమైతే నీ దాసులగు
ప్రవక్తలు నీ నామమును బట్టి మా రాజులకును మా యధిపతులకును మా పితరులకును యూదయదేశ
జనులకందరికిని చెప్పిన మాటలను ఆలకింపక 6 నీ ఆజ్ఞలను నీ విధులను అనుసరించుట మాని, పాపులమును
దుష్టులమునై చెడుతనమందు ప్రవర్తించుచు తిరుగుబాటు చేసినవారము. 7 ప్రభువా, నీవే నీతిమంతుడవు; మేమైతే
సిగ్గుచేత ముఖవికారమొందినవారము; మేము నీ మీద తిరుగుబాటు చేసితిమి; దానినిబట్టి నీవు సకల దేశములకు
మమ్మును తరిమితివి, యెరూషలేములోను యూదయ దేశములోను నివసించుచు స్వదేశవాసులుగా ఉన్నట్టియు,
పరదేశ వాసులుగా ఉన్నట్టియు ఇశ్రాయేలీయులకందరికిని మాకును ఈ దినమున సిగ్గే తగియున్నది. 8 ప్రభువా,
నీకు విరోధముగా పాపము చేసినందున మాకును మా రాజులకును మా అధిపతులకును మా పితరులకును
ముఖము చిన్నబోవునట్లుగా సిగ్గే తగియున్నది. 9 మేము మా దేవుడైన యెహోవాకు విరోధముగా తిరుగుబాటు
చేసితిమి; అయితే ఆయన కృపాక్షమాపణలుగల దేవుడైయున్నాడు. 10 ఆయన తన దాసులగు ప్రవక్తల ద్వారా
మాకు ఆజ్ఞలు ఇచ్చి, వాటిని అనుసరించి నడచుకొనవలెనని సెలవిచ్చెను గాని, మేము మా దేవుడైన యెహోవా
మాట వినకపోతిమి. 11 ఇశ్రాయేలీయులందరు నీ ధర్మశాస్త్రము నతిక్రమించి నీ మాట వినక తిరుగుబాటు చేసిరి.
మేము పాపము చేసితిమి గనుక– నేను శపించెదనని నీవు నీ దాసుడగు మోషే ధర్మశాస్త్రమందు ప్రమాణము
చేసియున్నట్లు ఆ శాపమును మా మీద కుమ్మరించితివి. 12 యెరూషలేములో జరిగిన కీడు మరి ఏ దేశములోను
జరుగులేదు; ఆయన మా మిదికిని, మాకు ఏలికలుగా ఉండు మా న్యాయాధిపతుల మీదికిని ఇంత గొప్ప కీడు
రప్పించి, తాను చెప్పిన మాటలు నెరవేర్చెను. 13 మోషే ధర్మశాస్త్రమందు వ్రాసిన కీడంతయు మాకు సంభవించునను
మేము మా చెడునడవడి మానకపోతిమి; నీ సత్యమును అనుసరించి బుద్ధి తెచ్చుకొనునట్లు మా దేవుడైన యెహోవాను
సమాధానపరచుకొనక పోతిమి. 14 మేము మా దేవుడైన యెహోవా మాట వినలేదు గనుక ఆయన తన సమస్త
కార్యముల విషయమై న్యాయస్థుడైయుండి, సమయము కనిపెట్టి, ఈ కీడు మా మీదికి రాజేసెను. 15 ప్రభువా
మా దేవా, నీవు నీ బాహుబలము వలన నీ జనమును ఐగుప్తులోనుండి రప్పించుట వలన ఇప్పటివరకు నీ
నామమును ఘనత తెచ్చుకొంటివి. మేమైతే పాపము చేసి చెడునడతలు నడచినవారము. 16 ప్రభువా, మా
పాపములను బట్టియు మా పితరుల దోషమునుబట్టియు, యెరూషలేము నీ జనుల చుట్టునున్న సకల ప్రజలయెదుట
నిందాస్పదమైనది. యెరూషలేము నీకు ప్రతిష్ఠితమైన పర్వతము; ఆ పట్టణము మీదికి వచ్చిన నీ కోపమును నీ

రౌద్రమును తొలగనిమ్మని నీ నీతికార్యములన్నిటిని బట్టి విజ్ఞానము చేసికొను చున్నాను. 17 ఇప్పుడైతే మా దేవా,
దీనిని బట్టి నీ దాసుడు చేయు ప్రార్థనలను విజ్ఞాపనలు ఆలకించి, ప్రభువు చిత్తానుసారముగా శిథిలమైపోయిన నీ
పరిశుద్ధ స్థలము మీదికి నీ ముఖప్రకాశము రానిమ్ము. 18 నీ గొప్ప కనికరములనుబట్టియే మేము నిన్ను
ప్రార్థించుచున్నాముగాని మా స్వనీతికార్యములనుబట్టి నీ సన్నిధిని నిలువబడి ప్రార్థించుటలేదు. మా దేవా, చెవి
యొగ్గి ఆలకింపుము; నీ కన్నులు తెరచి, నీ పేరు పెట్టబడిన యీ పట్టణము మీదికి వచ్చిన నాశనమును, నీ పేరు
పెట్టబడిన యీ పట్టణమును దృష్టించి చూడుము. 19 ప్రభువా ఆలకింపుము, ప్రభువా క్షమింపుము; ప్రభువా
ఆలస్యము చేయక చెవియొగ్గి నా మనవి చిత్తగించుము. నా దేవా, యీ పట్టణమును ఈ జనమును నీ పేరు
పెట్టబడినవే; నీ ఘనతను బట్టియే నా ప్రార్థన వినమని వేడుకొంటిని. 20 నేను ఇంక పలుకును ప్రార్థన చేయుచు,
పవిత్ర పర్వతము కొరకు నా దేవుడైన యెహోవా యెదుట నా పాపమును నా జనము యొక్క పాపమును
ఒప్పుకొనుచు నా దేవుని విజ్ఞాపన చేయుచునుంటిని. 21 నేను ఈలాగున మాటలాడుచు ప్రార్థన చేయుచు
నుండగా, మొదట నేను దర్శనమందు చూచిన అతి ప్రకాశమానుడైన గబ్రియేలను ఆ మనుష్యుడు సాయంత్రపు
బలి అర్పించు సమయమున నాకు కనబడి నన్ను ముట్టెను. 22 అతడు నాతో మాటలాడి ఆ సంగతి నాకు
తెలియజేసి ఇట్లనెను– దానియేలూ, నీకు గ్రహింపశక్తి ఇచ్చుటకు నేను వచ్చితిని. 23 నీవు బహుప్రియుడవు
గనుక నీవు విజ్ఞాపనము చేయనారంభించినప్పుడు, ఈ సంగతిని నీకు చెప్పుటకు వెళ్లవలెనని ఆజ్ఞ బయలుదేరెను;
కావున ఈ సంగతిని తెలిసికొని నీకు కలిగిన దర్శనభావమును గ్రహించుము. 24 తిరుగుబాటును మాన్పుటకును,
పాపమును నివారణ చేయుటకును, దోషము నిమిత్తము ప్రాయశ్చిత్తము చేయుటకును, యుగాంతము వరకుండునట్టి
నీతిని బయలు పరచుటకును, దర్శనమును ప్రవచనమును ముద్రించుటకును, అతి పరిశుద్ధ స్థలమును
అభిషేకించుటకును, నీ జనమునకును పరిశుద్ధ పట్టణమునకును డెబ్బది వారములు విధింపబడెను. 25
యెరూషలేమును మరల కట్టించవచ్చునని ఆజ్ఞ బయలుదేరిన సమయము మొదలుకొని అభిషిక్తుడగు అధిపతి
వచ్చువరకు ఏడు వారములు పట్టునని స్పష్టముగా గ్రహించుము. అరువది రెండు వారములు తొందరగల
సమయములందు పట్టణపు రాచవీధులను కందకములును మరల కట్టబడును. 26 ఈ అరువది రెండు వారములు
జరిగిన పిమ్మట ఏమియు లేకుండ అభిషిక్తుడు నిర్మూలము చేయబడును. వచ్చునట్టి రాజుయొక్క ప్రజలు పవిత్ర
పట్టణమును పరిశుద్ధ ఆలయమును నశింపజేయుదురు, వాని అంతము హఠాత్తుగా వచ్చును. మరియు
యుద్ధకాలాంతమువరకు నాశనము జరుగునని నిర్ణయింపబడెను. 27 అతడు ఒక వారమువరకు అనేకులకు
నిబంధనను స్థిరపరచును; అర్ధవారమునకు బలిని నైవేద్యమును నిలిపివేయును హేయమైనది నిలుచువరకు నాశనము
చేయువాడు వచ్చును నాశనము చేయువానికి రావలెనని నిర్ణయించిన నాశనము ముగించువరకు ఈలాగున
జరుగును.

# Daniel 9

*Daniel considers the time of the captivity.  His confession of sin, and prayer.*

1In the first year of Darius the son of Ahasuerus, of the seed of the Medes, which was made king over the realm of the Chaldeans;

2In the first year of his reign I Daniel understood by books the number of the years, whereof the word of the LORD came to Jeremiah the prophet, that he would accomplish seventy years in the desolations of Jerusalem.

3And I set my face unto the Lord God, to seek by prayer and supplications, with fasting, and sackcloth, and ashes:

4And I prayed unto the LORD my God, and made my confession, and said, O Lord, the great and dreadful God, keeping the covenant and mercy to them that love him, and to them that keep his commandments;

5We have sinned, and have committed iniquity, and have done wickedly, and have rebelled, even by departing from thy precepts and from thy judgments:

6Neither have we hearkened unto thy servants the prophets, which spake in thy name to our kings, our princes, and our fathers, and to all the people of the land.

7O LORD, righteousness belongeth unto thee, but unto us confusion of faces, as at this day; to the men of Judah, and to the inhabitants of Jerusalem, and unto all Israel, that are near, and that are far off, through all the countries whither thou hast driven them, because of their trespass that they have trespassed against thee.

8O Lord, to us belongeth confusion of face, to our kings, to our princes, and to our fathers, because we have sinned against thee.

9To the Lord our God belong mercies and forgivenesses, though we have rebelled against him;

10Neither have we obeyed the voice of the LORD our God, to walk in his laws, which he set before us by his servants the prophets.

11Yea, all Israel have transgressed thy law, even by departing, that they might not obey thy voice; therefore the curse is poured upon us, and the oath that is written in the law of Moses the servant of God, because we have sinned against him.

12And he hath confirmed his words, which he spake against us, and against our judges that judged us, by bringing upon us a great evil: for under the whole heaven hath not been done as hath been done upon Jerusalem.

13As it is written in the law of Moses, all this evil is come upon us: yet made we not our prayer before the LORD our God, that we might turn from our iniquities, and understand thy truth.

14Therefore hath the LORD watched upon the evil, and brought it upon us: for the LORD our God is righteous in all his works which he doeth: for we obeyed not his voice.

15And now, O Lord our God, that hast brought thy people forth out of the land of Egypt with a mighty hand, and hast gotten thee renown, as at this day; we have sinned, we have done wickedly.

16O LORD, according to all thy righteousness, I beseech thee, let thine anger and thy fury be turned away from thy city Jerusalem, thy holy mountain: because for our sins, and for the iniquities of our fathers, Jerusalem and thy people are become a reproach to all that are about us.

17Now therefore, O our God, hear the prayer of thy servant, and his supplications, and cause thy face to shine upon thy sanctuary that is desolate, for the Lord's sake.

18O my God, incline thine ear, and hear; open thine eyes, and behold our desolations, and the city which is called by thy name: for we do not present our supplications before thee for our righteousnesses, but for thy great mercies.

19O Lord, hear; O Lord, forgive; O Lord, hearken and do; defer not, for thine own sake, O my God: for thy city and thy people are called by thy name.

*The revelation concerning the coming of the Messiah.*

20And whiles I was speaking, and praying, and confessing my sin and the sin of my people Israel, and presenting my supplication before the LORD my God for the holy mountain of my God;

21Yea, whiles I was speaking in prayer, even the man Gabriel, whom I had seen in the vision at the beginning, being caused to fly swiftly, touched me about the time of the evening oblation.

22And he informed me, and talked with me, and said, O Daniel, I am now come forth to give thee skill and understanding.

23At the beginning of thy supplications the commandment came forth, and I am come to shew thee; for thou art greatly beloved: therefore understand the matter, and consider the vision.

24Seventy weeks are determined upon thy people and upon thy holy city, to finish the transgression, and to make an end of sins, and to make reconciliation for iniquity, and to bring in everlasting righteousness, and to seal up the vision and prophecy, and to anoint the most Holy.

25Know therefore and understand, that from the going forth of the commandment to restore and to build Jerusalem unto the Messiah the Prince shall be seven weeks, and threescore and two weeks: the street shall be built again, and the wall, even in troublous times.

26 And after threescore and two weeks shall Messiah be cut off, but not for himself: and the people of the prince that shall come shall destroy the city and the sanctuary; and the end thereof shall be with a flood, and unto the end of the war desolations are determined.

27 And he shall confirm the covenant with many for one week: and in the midst of the week he shall cause the sacrifice and the oblation to cease, and for the overspreading of abominations he shall make it desolate, even until the consummation, and that determined shall be poured upon the desolate.